Regd No. హ. 45 M 313

విడి ప్రతి ౧-౦-౧

గోలకొండపత్రిక

102521 ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్థవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౪ చిత్రభాను పుష్య శు॥ ౧౫ (౨౧-౧-౧౯౪౩ఫ.) గురువారము ● సంచిక ౭౧

చిట్టగాంగు ప్రాంతముపై శత్రువిమానాల దాడి

న్యూగినీలో ఆస్ట్రేలియనుల విజయము

ఇండియా

ఇటీవల జరిగిన ... శత్రు విమానాల దాడిసందర్భములో కొద్దిపాటు నష్టమైనట్లును, కొద్దిగాయములైనట్లును ఇపుడు తెలియుచున్నది. ఒక బాంబు ... నివాసములపైపడుటవల్ల ఆ కొద్దిగాయములును అయినవట.

జనవరి ౧౯వ తేదీరాత్రి చిట్టగాంగుప్రదేశముపై శత్రువిమానాలు కొద్దిసేపుదాడిచేసినవట. కొద్ది నష్టము కొద్దిగాయములుఅయినట్లు ప్రకటించబడినది. ... కొన్ని శత్రువిమానాలు చిట్టగాంగుప్రదేశములోని ... వెళ్లిపోయి బాంబులను వేసినవి. కొద్దిగాయములు, కొద్దినష్టమునుఅయ్యెనట. బ్రిటిషువారి విమానాలుపైకిపోయి శత్రువిమానాల నెదిరించినందుకు ఫలితముగ ఒక శత్రువిమానము నాశనము చేయబడినది ఇంకను అనేకములైన శత్రువిమానములు చెడిపోయినవి.

౧౯వ తేదీరాత్రి ... బెంగాలురాష్ట్రపు ఆగ్నేయ భాగమందు బ్రిటిషువారి ... ప్రదేశము మీదకిపోయి బాంబులనువేసినవి. ఏవోకొన్ని చిల్లరనష్టములు కలిగినవట ... [illegible]

[illegible]

బర్మా

[illegible]

చైనా

[illegible]

పసిఫిక్ ప్రదేశము

[illegible]

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయములో లలితకళా గోష్ఠి

మొదటిదినము (౨౧-౧-౪౩) సా. ౬-౦ లకు అధ్యక్షులు:- శ్రీ ఇ- సీతారామస్వామిగారు ఎం-ఎస్సీ- ఉపన్యాసములు:- గానకళ, శ్రీ పు- రామకృష్ణయ్యగారు; చిత్రకళ శ్రీ ... గారు-

రెండవదినము (౨౨-౧-౪౩) సా. ౬-౦ లకు ఉపన్యాసములు, కవిత్వకళ, శ్రీ ... గారు, నాట్యకళ, శ్రీ ... నారాయణగారు.

[illegible]

ఆఫ్రికా

[illegible] ఉత్తరఆఫ్రికాలో గిరాడ్ గారిసేనలు ... దక్షిణములో ... ఆక్రమించినవి-

హి. ఎ. హె. ది. నిజాంస్టేటు రైల్వే

నోటీసు

ప్రజలు 7 జనవరి 1943 రోజున హైదరాబాదు బి. జి. పార్శిలుఆఫీసు దగ్గర అగ్ని ప్రమాదము జరిగినసంగతి తెలుసుకొనియే యుందురు.

ఈప్రమాదములో చిక్కిన వస్తువులను చక్కచేసేపనులు జరుగుచున్నవి. 7 జనవరి 1943 నాటికిముందు హైదరాబాదు బి, జి. స్టేషనుకు బుక్ చేయబడిన రైల్వేపార్శిళ్ళ రశీదులు తమవద్ద ఉన్న,సరకులు పంపినవారు తమకు సంబంధించిన పార్శిళ్ళను ఇక్కడికి వచ్చి గుర్తుపట్టి తీసికొని పోగలరు.

సరకులు పంపినవారి ఇన్‌వాయిసులు (సరకులజాబితా) లేక బీజకృలను సరిగా గుర్తుపట్టుటకుగాను సరిచూడవలసి యున్నది. సరకులు పంపినవారికి తెలియచేయడము ఏమనగా వారు స్వయముగా వచ్చి అసలుపత్రములను రైల్వే రశీదులతో సహా చూపించగలరు.

చీఫ్ కమర్షియల్ మేనేజరు

గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర పుష్య శు॥ ౧౫ గురువారము

రాష్ట్రాభివృద్ధి

కొన్నిదినాల క్రిందట హైద్రాబాదు నగరములో జరిగిన ఆర్థిక మహాసభలో గౌ॥ ఆర్థికమంత్రిగారగు గౌ॥ గులాంమహమ్మదుగారు ఇచ్చిన యుపన్యాసము చాలవిలువగలది. ఇట్టి భావవైశాల్యముతో, విజ్ఞానముతో పూరితమైన యుపన్యాసమును మనము అరుదుగా వినినారమని చెప్పవలెను.

"ఇతరులకు బాధ కలిగించకుండా యుని మనము మన భావాలను అణచుకొని గూడదు— ధనిక శ్రేణులవారికి (Vested interests) దెబ్బ తగులునుదేమోనని మనము వెను తీయగూడదు"

అని వారు సెలవిచ్చిరి. నిజముగా మన దేశమునకు కావలసిన విషయమును వారు స్పష్టముచేసినారు. మన రాష్ట్రములో భావనిరోధముకలదు. సభలకు ప్రభుత్వానుమతి కావలెను. అనుమతిని కష్ట నష్టములతో సంపాదించుకొన్నను జనులు భయపడుచు తమ మనస్సులలోని మాటలను బాహాటముగా వెలిబుచ్చుటలేదు. గౌరవనీయులైన ఆర్థికమంత్రిగారు సెలవిచ్చినట్లుగా భావనిరోధములేకుండాయుండినచో మన దేశమునకెక్కు, వలాభముండును. ప్రభుత్వమువారికిని ప్రజలకోరికలు సువ్యక్తమగుచుండును. నిరోధకములు పూర్తిగా నుండకూడదని మేమనము. విచ్చలవిడిగా బాధ్యతారహితముగా తప్పుడు భావములను ప్రచారము చేయవలెనని యెవ్వరును కోరరు. శాసనబద్ధమై సంఘోపకారకమైయుండు భావములకు వివిధమగు నిరోధములను ఉండగూడదని మే మనుచున్నాము.

రాష్ట్రములోని ఆర్థిక వేత్తలు ప్రభుత్వమునకు తమభావములను వెలిబుచ్చి తోడ్పడవలెనని మంత్రిగారన్నారు. కాని మన రాష్ట్రములో ఆర్థిక సమస్యలపై శాస్త్రీయదృష్టితో పరిశీలించువారు అరుదుగానున్నారు. గౌ॥ మంత్రిగారు సెలవిచ్చినట్లుగా ప్రపంచమందలి ఆర్థికపద్ధతులను గమనించి మన దేశమందు వ్యాపించిన దారిద్ర్యమును పరిశీలించి, దానికితగిన ఆలోచనలు చెప్పుట చాలా అవసరము. మన ప్రభుత్వమువారు ౧౫ ఏండ్లనుండి రాష్ట్రములో ఆర్థిక పరిస్థితులను విచారింపజేయుచు వచ్చినారు. రైతుల అప్పులను తగ్గించుటకై కావలసినన్ని శాసనములు చేసినారు. ప్రజల క్షేమమును కోసము కావలెనో అట్టిసహాయమును శక్తికొలది చేయుచునే యున్నారు. ఇంకను చేయుటకు సిద్ధముగానేయున్నారు. కాని సరియగు పద్ధతులపై విచారణలుచేసి ప్రజల క్షేమమునకవసరములో ప్రభుత్వమువారికి నచ్చజెప్పు ఆర్థిక వేత్తల అవసరమెంతయైనను మనకు కలదు. మన ప్రజానాయకులు ప్రధానముగా ఆర్థిక వేత్తలు కావలసియుండును. వీండివిడి అర్థశాస్త్రజ్ఞానము చాలదు. వారు సరియగు సంపూర్ణప్రజ్ఞను సంపాదించుకొనవలెను. ఇక ముందు కాలములో భారతదేశమునకు సైన్యవేత్తలు, ఇంజనీయర్లు, అర్థశాస్త్రజ్ఞులు విరివిగా కావలసియుండును.

రాష్ట్రములో కొందరికి కొన్నివిషయాలలో మొనాపలీలిచ్చినారు. అది సరికాదని గౌ॥ ఆర్థికమంత్రిగారభిప్రాయపడినారు ఇందు ప్రత్యేకముకూడ సత్యములేకూడినట్టిది. ఇప్పుడీ మొనాపలీ తగ్గిపోవుచున్నది. మొనాపలి దేశానికి చాలానష్టకారి. దీనిని ఇకముందెన్నటికిని ఎవ్వరికిని ఇయ్యకుండా ప్రభుత్వమువారు శాసనము చేయవలసియుండును.

"మా ఆర్థికజీవనము హైద్రాబాదు నగరములో మాత్రమే లేదు" అని మంత్రిగారన్నారు. ఇప్పటికేమో హైద్రాబాదుకున్న ప్రాముఖ్యతలో శతాంశముగూడ జిల్లాలకు లేదు. ఈ దృక్పథము మారవలెను. మనపల్లెలపైన ప్రభుత్వముయొక్కయు ప్రజానాయకులయొక్కయు దృష్టి సంపూర్ణముగా మారవలెను. మనపల్లెపట్లలోనిస్థితిని ఆర్థికమంత్రిగారు చాలచక్కగా వారువచ్చిన కొలదికాలములోనే గ్రహించినారు.

"అవిద్య, మూర్ఖత (Ignorance) నికృష్టజీవనము Low Standard of life), బొటలుఅధ్వాన్నముగాయుండుట, జీవనము గడచుటలో దుర్భరత్వము" ఇవన్నియు పల్లెలలో నున్నవన్నారు ఇంతేకాదు. రోగములు వైద్యసౌకర్యము లేకుండుట, మురికి,టపాసౌకర్యము లేకుండుట, ఇతర నాగరక జీవనావసరములు శూన్యములై యుండుట — ఇటివెన్నో పల్లెటూళ్ళవారి నొసట బ్రహ్మదేవుడు సుస్పష్టముగా వ్రాసియున్నాడు. మన పల్లెజనులకు అవసరమగు సౌకర్యములను ప్రభుత్వముకూర్చుట ప్రథమవిధి. పల్లెజనులే ప్రభుత్వాన్ని పోషించుచున్నారు.

ఆదాయపన్ను విషయమై ఆర్థికమంత్రిగారు మరొకమారు నొక్కిచెప్పినారు. మేమును మరొకమారు అదే మాట అంటున్నాము. ఆదాయపన్ను ఏర్పాటు అయితీరవలెను. అది తప్పదు.

ఆర్థికమంత్రిగారి భావవైశాల్యమునకు వారి నిష్పాక్షిక దృక్పథమునకు వారి ప్రజాహిత చింతనమునకు వారినెంతప్రశంసించినను లోపములేదు. వారికాలములో మనరాష్ట్రముయొక్క ఆర్థికాభివృద్ధి అపారముగా కలుగవలెనని ఆశించుచున్నాము.

అగ్గిపెట్టెల కంట్రోలు

[ఎ.పి] సికింద్రాబాదు ౧౯ జనవరి [illegible]

సర్కారువారు అగ్గిపెట్టెలధర కంట్రోలుచేసినది సర్వజనవిదితము. [illegible]

పారిశుద్ధ్యము

గ్రామములో మోరీలు, రోడ్లపైనుండి చెత్త [illegible]

సైపురైటరుయంత్రాల అమ్మకము కంట్రోలు

భారతదేశంలో సైపురైటరుయంత్రాల [illegible]

విశ్వవిద్యాలయముల మధ్యవర్తి సంఘము

సైనానికులకు, ఏవూవ దళముల యుద్యోగులకు [illegible]

[illegible]

బెంగుళూరులో రేషనింగు

[illegible] బెంగుళూరునగరమునందు [illegible] రేషనింగుపద్ధతి [illegible] మైసూరు ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది

పత్రికలకు కాగితం సప్లై మరితగ్గుట

[illegible]

చిల్లరకై మదరాసులో హోటల్లసోదా

[illegible]

కర్నూలు నుండి హైదరాబాదుకు బియ్యం ఎగుమతి నేరము

కర్నూలు, జనవరి ౧౮

[illegible]

[ఆంధ్రపత్రిక]

కర్నూలుకు హైదరాబాదునుండి సజ్జలు

కర్నూలు, జనవరి ౧౮

[illegible]

[ఆంధ్రపత్రిక]

[illegible]

జపాను ప్రధాని హెచ్చరిక

టోకియో, జనవరి

[illegible] "[illegible] మేము పోరాడగలిగి [illegible] యున్నాము!"

భారతదేశానికి తుర్కీపత్రికాప్రతినిధుల రాక

[illegible] జనవరి ౧౮

[illegible]

జర్మనీపక్షరాజ్యాలలో ఇరాఖు యుద్ధప్రకటన

ఇరాఖులో జర్మనీపక్షీయుల కుట్రల ఫలితమట

జర్మనీ, ఇటలీ, జపానులతో ఇరాఖు రాజ్యము యుద్ధస్థితిలోనున్నట్లు లండనులోని ఇరాఖు రాయబారవర్గమువారు తెలిపినారు.

ప్రభుత్వ ప్రకటన

[illegible]

గోధుమల కూపనులకై మొఱ

[విలేఖరి]

భువనగిరి ప్రజలు నల్లగొండ అక్వల్ తాలూక్దారుగారికిని, హైదరాబాదు నందలి చీఫ్ కంట్రోలరు గారికిని, తమకు గోధుమ కోటా లు స్థానికకంట్రోలు ఆఫీసరు గారిద్వారా లభించుట లేదని, గరకాస్తులు పంపించుకున్నారు. స్థానికంగా గోధుమల కోటాలు సర్కారీ ఉద్యోగులకును, క్లబ్ మెంబరులకును మాత్రమే లభించుచున్న వనియు, డాక్టరుగారి సలహాపొందిన రోగులకుగూడా కూపనులు ఇయ్యబడుటలేదనియు, పీర్ల పండుగకు, సంక్రాంతి పండుగకు సందర్భమునగూడా జనసామాన్యమునకు కూపనులు ఇయ్యబడలేదనియు దరఖాస్తుయందు నివేదింపబడియున్నది.

మానుకోట తాలూకా ప్రథమాంధ్ర మహాసభ

మానుకోట తాలూకా ప్రథమాంధ్ర మహాసభ శ్రీయుత కొమరగిరి నారాయణరావుగారి అధ్యక్షత క్రింద [illegible] జరుగును. ఇదివరలో ఓరుగల్లు జిల్లా ద్వితీయాంధ్రమహాసభ ఇక్కడ జరుపుటకు పూర్తియేర్పాటులు జరిగి ప్రభుత్వము వారి నిర్బంధము వలన ఆపివేయబడినది. అందువలన ఇపుడు తాలూకా సభ చేయుటకు ఏర్పాటు చేసినాము. కావున సభ్యులు అభిమానులందరు దయచేయ ప్రార్థన.

మానుకోట తాలూకా ప్రథమ గ్రంథాలయ మహాసభ

ప్రథమ ఆంధ్ర మహాసభతో తాలూకా గ్రంథాలయసభ శ్రీయుత [illegible] గారి అధ్యక్షత క్రింద ఈ పుణ్య బగిమీ [illegible] వారము సాయంత్రము జరుపుటకు ఏర్పాటు చేయనైనది. కావున అభిమానులందరు దయచేయగలరని ప్రార్థన.

ఇట్లు

ఆహ్వానసంఘాధ్యక్షుడు, మానుకోట

ఇరుకుళ్ల రాజయ్యగారు

గత్తరవలన మరణము

[స్వ....] చండుపట్ల ౨౦-౩-౫౮ తేది కడపర్తిలో కొండూరును, నక్రేకంటిలో ఇద్దరును పేరుమట్లలో మగ్గురును గత్తరవ్యాధివలన మరణించినట్లును, యీ మరణించినవారందరును పేదవారును కూలిపనిచేసి జీవించువారనియు తెలిసినది. కడపర్తి డాక్టరుగారు సూదీ టీకాలు వేయుచున్నట్లు తెలియుచున్నది.

పశువుల మరణాలు

[ఒక విలేఖరి]

ఈ గ్రామము మహబూబునగరం జిల్లాలో నారాయణపేటకు [illegible] మైళ్ళ దూరమున్నది. [illegible] పశువులు విపరీతముగా చనిపోవుచున్నవి. [illegible] డాక్టరు వచ్చి కొంత మందిచ్చిపోయిరి గాని మరణాలు ఆగలేదు. మార్గశిర [illegible] నెలలో ఈ తాలూకాలో [illegible] నష్టము కలిగినందుకల్ల ఈ నెలలో చాలా అవస్థగ నున్నది.

జగిత్యాల రైతుల మొఱ

జగిత్యాల రైతులు తమ పంటలు చెడినందున బకాయిదారు పూర్తిగ మాఫీ చేయవలెనని మొఱ పెట్టుకొనినను, దానిని పరిశీలన చేయుచున్నారనియు; ఈ విషయమై పై అధికారులకు మొఱపెట్టుకొనవలెనని [illegible] ఈలోగా బకాయిదారు వసూలు చేయుటకు ఆజ్ఞ ఇచ్చినారని జరుగుచున్నదనియు, కొట్టివసూలు చేయవలసినదైనను వాపసు ఇప్పించవలెనని యు తెలిసి తాము చాలకష్టములో నున్నారనియు [illegible] తారీఖున ఒక మొఱ ప్రకటనార్థము మాకు పంపబడినది.

సెంట్రల్ బాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1948 సంవత్సరపు 3 o/o డిఫెన్సు బాండ్లు కొనువారికై సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేకస్కీము.

(1) సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు 1948 సంవత్సరపు 3 o/o డిఫెన్సు బాండ్లు ప్రకటింపబడిన షరతుల ప్రకారము యిత్తురు.

(2) బాండ్లకొరకు దరఖాస్తు చేయువారు తాము బాండ్లకోరిన మొత్తములో ప్రతిశతి 5 సం॥ ముందుగా చెల్లింపవలయును. రు॥ 100 లకు అంతకుపైన గాని దరఖాస్తులు తీసికొనబడును.

(3) తరువాత బాండ్ల మొత్తము యీ క్రిందివిధముగా చెల్లింపవలయును. మొదటి మూడు నెలల వరకు ప్రతినెల 5 గాని అంతకెక్కువగాని చెల్లింపవలయును, మిగత మొత్తము దరఖాస్తు చేసిన తేదినుండి రెండు సంవత్సరములలోగా కొన్ని వాయిదాలద్వారా పూర్తిగా చెల్లింపవలయును.

(4) బాండు విలువను పూర్తిచేయుటకై చెల్లింపబడిన కిస్తు మొత్తముపై బ్యాంకువారు నూటికి 2 1/2 వంతున వడ్డీయిచ్చెదరు.

(5) పూర్తి మొత్తము చెల్లించిన తరువాత బాండ్లు యియ్యబడును.

(6) బాండు మొత్తము పూర్తిగా చెల్లించినతరువాత ప్రతిశతి 2 1/2 వడ్డీ లెక్కింపుతో, బాండు యియ్యబడిన తేదినుండి సరియైనవడ్డీ చెల్లింపబడును.

(7) బాండుయొక్క పూర్తి మొత్తమును చెల్లించక మునుపే అత్యవసరమైనయెడల బ్యాంకు గారు దానిని మార్కెటు రేటు ప్రకారము [illegible] చెల్లించబడిన పైకమును కట్టుకొని మిగత పైకము నిత్తురు.

హైదరాబాదు-దక్కన్   మీ నేస్తుడు,

18-3-48   కె. కె. వికాజీ

ప్రకటన

ఇందుమూలమున సమస్తజనులకు తెలియజేయునది మేమువరకు తూర్పు గోదావరిజిల్లా కావరస్తుడైన బిమరు రాజయ్య, రెడ్డి అండ్ కో, (కుష్టు, సుఖ, బొల్లి, అండ్ చర్మరోగ చికిత్సానిపుణులు) గోపాలపురమువారి ఔషధములను విక్రయించుటకు కొద్దికాలము ఏజంటుగా పనిచేసినాడు. సుమారు రెండుసంవత్సరములక్రితమే, అతనిని మాకంపెనీ ఏజంటుపదవినుండి తొలగించినాము, తానుఅమ్ము ఔషధములకు కంపెనీవారు ఏమాత్రము బాధ్యులుకారు. మా బ్రాంచిఆఫీసును 3560 కింగ్సు వే, సికింద్రాబాదులో స్థాపించినాము. వలయువారు సదరుబ్రాంచికి స్వయముగా వచ్చి గాని ఉత్తరములద్వారాకాని మాయందులను బడయుగలరు:

ఇట్లు,

రెడ్డి అండ్ కో (రిజిష్టరు)

(కుష్టు, సుఖ, బొల్లి, చర్మరోగ చికిత్సానిపుణులు)

గోపాలపురం, వయా (తూ. గోదావరిజిల్లా)

ఆలయములోనే దేవుని సేవ

[illegible]

గ్రంథాలయము

[illegible]

ప్రాథమిక పాఠశాల

[illegible]

ప్రఖ్యాత ఆంధ్రునికి గొప్ప దానము

[illegible]

మద్యపానవిషేధ విధానమును వదలుట

[illegible]

[illegible]

[illegible]

[illegible]

౧౨వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ

తీర్మానములు

మహాసభా సమావేశము హిందూపురములో ౧౯౪౨ డిసెంబరు ౨౬నుండి జనవరి ౧వ తేదీవరకు జరిగెను. ౨౯వ తేదీ సాయంకాలము పెంకటి కోట కార్యక్రమమిగిలి తెలుపబడినది.

అందులో అన్నపూర్ణాపవ్యాసానంతరము ఆంధ్రదేశ గ్రంథాలయ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు సంఘకార్యక్రమమును గూర్చి సంగ్రహముగ సభకు తెలిపి మహాసభకు పంపబడిన సందేశములను చదివెను. పిమ్మట బి. ఆర్. కృష్ణస్వామి, ఎం. ఏ. గారు కళాప్రదర్శన ప్రదర్శనము ప్రారంభించిరి.

మహాసభ జయప్రదము గజగజకరెంది ఆశీర్వదించుచు సందేశములు పంపిన వారిలో డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డి, ప్రతాపరెడ్డి, పూర్ణంబాకర్, సీతారామయ్య, మల్లి శ్రీనివాసరావు, పీతాంబరం వెంకట కృష్ణమాచార్యులు, గద్దమూడి వెంకటరత్నం, [illegible] వెంకయ్య మున్నగువారు కలరు.

రెండవనాటి కార్యక్రమము — సాంకేతిక సమావేశము

౩౦వ తేదీ ఉదయము సాంకేతిక శాఖా సమావేశము జరిగెను. శ్రీ వు. కొండారెడ్డి గారు రాజా అనందున శ్రీయుత మల్లెల రామమూర్తి గారి అధ్యక్షత వహించిరి. శ్రీ కొండారెడ్డిగారి అధ్యక్షోపన్యాసమును మదనపల్లి వాస్తవ్యులు విద్వాన్ సుబ్బరామప్ప బి.ఏ., బి.ఇ.డి. గారు చదివిరి. సాంకేతిక శాఖయొక్క ఆవశ్యకతను వివరించి ఆధునిక గ్రంథాలయ నిర్వహణమున గల పలు అంశ ముఖ్య సూత్రములను సూచించిరి. శ్రీ పాతూరి నాగభూషణం, డాక్టరు [illegible] శ్రీ [illegible] కృష్ణయ్యగారలు మాట్లాడిన పిదప అధ్యక్షుని ఉపసంహార వాక్యములతో సీ శాఖా సమావేశము పూర్తి ముగిసెను.

ప్రచార శాఖా సమావేశము

ఈ క్రమము జరిగిన ప్రచారశాఖా సమావేశమునకు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు ఎం. ఏ. గారధ్యక్షత వహించిరి. ప్రచార కార్యక్రమమునందు కన్ను, చెవి రెంటిని అర్థించి ఉపయోగించడం చాలా ముఖ్యము. నేటి పరిస్థితులలో చలనచిత్ర సంయోగము చాల ముఖ్యమైనదిగా యున్నది. దీని యావశ్యకతను గట్టిగ ప్రచారము చేయవలెననిరి. విద్యావిధానము ప్రజాజీవితముతో సంబంధము లేని సూత్రానుసరణ గ్రంథాలయోద్యమమును నడచిన ప్రయోజనము కలుగదనిరి. గ్రంథాలయోద్యమమునకు సంబంధించిన వివిధవిషయములను గూర్చి డాక్టర్ కె. ఆర్. శ్రీనివాసయ్యంగార్, యాదగిరి లక్ష్మీ వెంకటరమణ, వి. రామస్వామి అయ్యంగార్, వై. వి. అధ్యక్షుల నాయుడు, రావు గోపాలరెడ్డి, పాతూరి నాగభూషణం, పీతాంబరం వెంకటకృష్ణమాచార్యులు, [illegible] తుమ్మ గుడి సుబ్బమూర్తి, పౌర్ణంది అనంతలక్ష్మీపతి శాస్త్రిగార్ల వ్యాసములు సభలో చదువబడెను. ప్రాచీన భారతీయ విజ్ఞానమును గూర్చిన తమ వ్యాసమును డాక్టర్ [illegible] వెంకటాచార్యులు గారు చదివిరి.

జనాబ్ ఉమర్ ఆలీషా వి. ఎం. ఎల్. ఏ. [శాసన్] గారు గ్రంథాలయములు [illegible] ప్రాచీన సత్యముల గూర్చి కంటె పైగా [illegible] తమ ఉపన్యాసమును మహోజ్వలముగ చేసిరి. పిమ్మట అధ్యక్షుని అంత్యోపన్యాసముతోను, కృతజ్ఞతా వందన సమర్పణముతోను ఈ సమావేశము ముగిసెను.

మూడవనాటి కార్యక్రమము — వయోజనవిద్యా శాఖా సమావేశము

౩౧వ నాటి ఉదయము వయోజన విద్యా శాఖా సమావేశము జరిగినది. [illegible] శ్రీ కే. కే. బి. సు. [illegible] అధ్యక్షత వహించిరి. వయోజనవిద్యలో మూడు గల అనుభవము, అక్షరాస్యతా ప్రచార విషయమై వారు గావించిన కృషిని సోదాహరణముగ వివరించిరి. శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు ఎం. ఏ. గారు వయోజనవిద్యాబోధకులకు శిక్షణ ఆవశ్యకతను నిరూపించి తాము శిక్షణతరగతులలో అవలంబించిన కార్యక్రమములు విపులముగ ప్రకటించిరి. శ్రీ టి. అప్పలనరసయ్య ఎం. ఏ. బి. ఎల్. గారు "మానవపతనము" ను గురించి, శ్రీ [illegible] వెంకటరమణయ్య గారు "ఆంధ్ర వయోజనవిద్య" ను విషయమున్పైనను మాట్లాడిరి.

మహాసభ అంతిమ సమావేశము

ఈ సభ మహాసభాధ్యక్షుని యధ్యక్షతన తీర్మానములు చేయబడెను. ధన్యవాద సమర్పణ, [illegible] ప్రస్తుత [illegible] శ్రీ రామానందం [illegible] మహాసభాపక్షము [illegible] అధ్యక్షులు ఉపసంహార వాక్యములతో సభ ముగిసెను. తోను మధ్యాహ్నము ౧గంటకు మహాసభముగిసెను.

తీర్మానములు

ఆంధ్రయూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ. శ్రీ. ఓరుగంటి వెంకటేశ్వరశర్మ గారి అకాల మరణమునకు విషాదముతో తీర్మానము. ఈ సంవత్సరము చెన్నరాజధానిలో గ్రంథాలయములకు ౩౫౦౦౦-౦-౦ విరాళమునిచ్చిన మదరాసు ప్రభుత్వమువారికి సభ కృతజ్ఞత తెలుపుచు ఈ మొత్తమును కనీసము అక్షరాస్యతా పెంపుదలకు హెచ్చించవలెనని, గ్రంథాలయములకు విరాళమిచ్చుటలో ఆయా గ్రంథాలయముల పనినిబట్టి నిర్ణయించవలెనని కోరుచున్నది. గ్రంథాలయములకు విరాళమిచ్చు పద్ధతిని ఏర్పాటు చేయవలెననియు మదరాసు ప్రభుత్వము వారిని కోరుచు తీర్మానము; ప్రభుత్వము వారి విరాళము పొందిన గ్రంథాలయములకు వచ్చిన మొత్తములో నిర్దిష్టమైన భాగమును వ్యయపరచి మొత్తము చేరని ప్రభుత్వము వారు విధించిన షరతులో గ్రంథాలయముల కిబ్బంది కలుగును. కావున దీనిని రద్దు చేయవలసినదిగ మదరాసు ప్రభుత్వము వారిని కోరు తీర్మానము, ఆమోదించబడినవి: మరియు ఈ క్రింది తీర్మానము లామోదించబడినవి.

ఇతర విశ్వవిద్యాలయముల వలె గ్రంథాలయ శిక్షణ తరగతుల నేర్పాటు చేయుటకు ఆంధ్రవిశ్వవిద్యాలయము వారికి తగు సహాయము చేయవలసినదిగ సభవారు కోరుచున్నారు. తిరిగి గ్రంథాలయ శిక్షణ తరగతులను వెంటనే ప్రారంభించవలెనని ఆంధ్ర విశ్వవిద్యాలయాధికారులను కోరుచున్నారు.

ఆంధ్రయూనివర్సిటీ రేడియో [illegible] లో పాఠశాల గ్రంథాలయములను పరిశీలించు వారికి సర్టిఫికెటులను యిచ్చు పద్ధతి నేర్పరచవలెను. ఆ సర్టిఫికేట్ గ్రంథాలయాధికారులకు నేర్పాటు చేయవలసినదిగ ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేటువారిని మహాసభవారు కోరుచున్నారు.

ఆంధ్రదేశములోని గ్రంథాలయములు అభివృద్ధి చెందకపోవుటకు కారణము కృషి లేకపోవుటయే. ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము దేశములోని గ్రంథాలయములు, పఠనమందిరములు, స్థానిక సంస్థలు, సహకార సంఘములు, విద్యాభిమానులగు వ్యక్తులు సభ్యులుగ చేరి ఆంధ్రజాతీయ వికాసమునకు, గ్రంథాలయోద్యమాభివృద్ధికి తోడ్పడవలెనని ఈ సభవారు ఆంధ్రదేశీయులను ఆయాస్థల నిర్వాహకులను కోరుచున్నారు.

[అ] ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము వారిచే నిర్వహింపబడు గ్రంథాలయ శిక్షణ తరగతులలో చేరి శిక్షణ పొంది ప్రవీణత సంపాదించిన వారిని నియమించవలెనని గ్రంథాలయముల నిర్వాహకులను సభవారు హెచ్చరించుచున్నారు.

[ఆ] స్థానిక సంస్థలు తమ గ్రంథాలయోద్యోగులను శిక్షణతరగతులకు పంపవలెననియు ఇందుకు తగిన సదుపాయములను వారికి కలుగచేయవలెననియు సీ సభవారు కోరుచున్నారు.

[ఇ] ఆంధ్రదేశమునందు గ్రంథాలయ శిక్షణ తరగతులను నిరంతరముగా జరుపుటకు విద్యాపోషకులగు శ్రీ శ్రీ శ్రీ జయపురి మహారాజా విక్రమదేవవర్మ గారిని ఈ భారము గ్రహించవలసినదని ఈ మహాసభవారు ప్రార్థించుచున్నారు.

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము వారు ప్రచురించు గ్రంథాలయ సర్వస్వము అను తెలుగు మాసపత్రికను ఆంధ్రదేశమునందలి గ్రంథాలయములు, పఠనాలయములు గ్రంథాలయ సహాయము చేయవలెనని సభవారు కోరుచున్నారు.

ఆంధ్ర జనసామాన్యమునకు పనికివచ్చు వివిధ విషయములపై ప్రవీణులచే రచింపబడిన గ్రంథాలను ప్రచురించవలెనని ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము వారిని కోరుచున్నారు.

గ్రంథకర్తలు ప్రచురణకర్తలు పూర్వగ్రంథములను ప్రచురించుటయే గాక ఆధునిక విషయములపై గ్రంథములను వ్రాయించి ప్రచురించి చౌకగ అమ్మవలెనని [illegible] శ్రద్ధ చూపవలసినదిగ ఈ మహాసభవారు కోరుచున్నారు.

రావు సాహెబ్ గోటేటి జోగిరాజు గారు వ్యవసాయ విజ్ఞాన ప్రచార విషయమై గావించు కృషిని మహాసభవారభినందించుచు వారి గ్రంథములను తమ గ్రంథాలయములలో నుంచవలెనని [illegible] ఆంధ్రదేశమునందలి గ్రంథాలయ నిర్వాహకులను కోరుచున్నారు.

ఇతర సభలు

మహాసభతో పాటు జరిగిన పండితసభకు కళాప్రపూర్ణ శ్రీ జనమంచి శేషాద్రిశర్మగారును, సాహిత్య సమావేశమునకు శిరోమణి కె. వెంకట్రామశాస్త్రిగారును, ఆర్యసాహిత్యసభకు శ్రీ వేదులపల్లి కృష్ణశాస్త్రిగారును, రాయలసీమ కళాపరిషత్సమావేశమునకు శ్రీ మాన్ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ గారును అధ్యక్షులుగ నుండిరి. రాయలసీమ కళాపరిషత్సమావేశమును శ్రీమాన్ తాడిపత్రి రాఘవాచార్యులు బి. ఏ., బి. ఎల్. గారు ప్రారంభించిరి. సభలో తెలిసిన పండితుల సత్కారము పైకళాపరిషత్తువారు సన్మానించిరి. ఆనంద కర్జురాలు పలువురు వివిధ విషయములను గూర్చి ఆయాసభలలో ఉపన్యసించిరి. ఆయా సమావేశములు హిందూపురములో మైసూరు దూరమునగల వివాహమందిరమునందు లక్ష్మీనరసింహ హిందూపురమునందలి శ్రీ లక్ష్మీ నాటకశాలయందును జరిగినవి.

ఆయుర్వేదము

దేశములో ఔషధములు సంగ్రహించుట చాలా కష్టముగా యుండెను. ఎందుకనగా ధరగల ఔషధములు మరియు కొద్ది ఖర్చుతో ఓషధులచే ఔషధముల తయారు చేయబడినవి సంగ్రహణము మామూలీ పనికాదు. నగరములోని వైద్య మహాశయులు హైద్రాబాదు బయటి ఫార్మసీలనుండి ఔషధములు తెప్పించి రోగులకు అందిచ్చుచుండిరి. కాని ఇప్పుడు

వాసుదేవఆయుర్వేద ఫార్మసీ

స్థాపన ఆయినప్పటినుండి చాలా వెలగల ఔషధములు, భస్మములు, ద్రావకములు, పర్పతులు మొదలగునవి సులభముగా సంగ్రహించబడును.

మేనేజరు.

వాసుదేవ ఆయుర్వేద ఫార్మసీ, లిమిటెడ్

మాహారాజ్ ఉస్మానియా, శారాఫీసు యెదురుగా హైదరాబాదు. దక్కన్

Khan&Sons)

[అసోసియేటెడ్ ప్రెస్]

బొంబాయి, జనవరి౧౯

బాంబులు తయారుచేయుటకు ఉపయోగపడే రసాయన ద్రవ్యములు పెద్దరాశులను గంధక ద్రావకములు మొ. జాడీలను గతవారము పోలీసులు మాతుంగాలో సోదాలు గావించి పట్టుకొనిరి. ఆట్టి ఒకస్థలము మహారాణు కొండలో సోదా జరుపగా అయుధములు కనుబడెను. [illegible] చిన్న బాంబులు దొరికినవి. ఈసందర్భమున పోలీసులు ౧౩మందిని అరెస్టుచేసిరి. ఇటీవల కొన్ని మాసాలలో సంభవించిన ప్రేలుళ్లకు యిది మూలములని యెంచబడుచున్నది.

పూనా, జనవరి౧౯

బెల్గాం జిల్లాలో ఆకోట్లు నిప్పుపెట్టబడిన సంగతి అందుచున్నది. మండపాలు ముగు తాలూకాలో, ఆంకలిలో ధర్మశాలలు, ముగుడ గ్రామములలో పైప్రకటనలు [illegible] నిప్పుపెట్టబడెను. గోకక్ తాలూకా [illegible] లో చావడి వాకిటే ముఖ్యాలీలో పోలీసులు తగులబెట్టిరి. హిందటి తాలూకాలో [illegible] కొన్ని చావడీలకు ఆంటూయలు నిప్పుపెట్టినట్లు సమాచారము తెలిసెను.

క్రొత్తఢిల్లీ, జనవరి౧౯

ఢిల్లీలోగాను ప్రదేశమునా పోలీసులు నేడొక గృహమును సోదాచేసి బాంబు తయారుచేయుటకు ఉపయోగపడే ద్రావకములు వస్తువులుగల కట్లాడీలను పట్టుకొనిరి.

సెక్సోనా

సంభోగహీనతగల వయస్సుగలవారైన ముసలివారైన "సెక్సోనా" వాడినచో ఎల్లప్పటికోరకుపోవును. బయటిప్రాంతకు చాలాసిరపాయకరమైన ప్రకృతిసిద్ధమైన మందు-హానికరమైన వస్తువులు ప్రకటించెదరు-జాగ్రత్త. "సెక్సోనా" సంభోగహీనత, నపుంసకత్వమును పోగొట్టునుమరియు అన్ని వయస్సులలో వీర్యవృద్ధిచేయును- నూర్లకొలది లాభమును పొందినారు-

నం ౧ బుడ్డి రూ ౩ స్పెషల్ రూ ౫

సోల్ ఏజంట్లు

యక్ బ్రైట్ అండ్ కం

కెమిస్టులు, వరేడు రోడ్డు సికింద్రాబాదు శాలిబండా వాక్ ఫార్మసి కెమిస్ట్రీలు సికింద్రాబాదు మరియు ఉల్లాఖబజారు హైదరాబాద్

Musthafa anCo)

క్రొత్తఢిల్లీ, జనవరి౧౯

౧౯౦౮ సం॥ ప్రేలుడుపదార్థముల చట్టం ౩, ౪, ౫ సెక్షనుల క్రింద నేరాలుచేయువారికి మరణశిక్షను వర్తింపచేయుటకు రాష్ట్రీయప్రభుత్వాలకు అధికారమిచ్చుచు శిక్షలు ఎక్కువచేయు ఆర్డినెన్సు(౧౯౪౩) ఒకటవదిన యూవార్ప్రకటింపబడెను- ప్రేలుడువస్తువులు తయారుచేసి తమవద్దనుంచుకొన్నవారికిని ప్రేలుళ్లుగావించి ప్రజలప్రాణాలకు అపాయముకలుగచేయువారికిని యీశిక్ష వర్తింపజేయబడును.

విధ్వంసక క్రియలకుకూడ మరణశిక్షవిధించుటకు యీ శాసనపూర్వమే యధికారముకలదు అట్టి విధ్వంసకచర్యలను చేయ సిద్ధపడువారికికూడా యీశిక్ష వర్తింపచేయవచ్చును-

వ్యవసాయోపయోగములగు భూములు

ప్రజోపయోగమునకై ప్రత్యేకించబడి ఆపనుల కుపయోగించకుండ రిజర్వులో నున్న భూమిని రాబోవు కాలములో ౧౩౫౨ ౧౩౫౩,౧౩౫౪ ఫసలీలందు తాత్కాలికముగా ఆహారానికి పనికివచ్చుపంటలను పండించుటకై ఎవరికైనను శిస్తులేకుండా యిచ్చుటకు ప్రభుత్వము వారు అంగీకరించిరి.

హానిమానిక్ హోమియోపతిక్ దవాఖానా

సాగర్ టాకీసు యెదురుగా హైద్రాబాదు, దక్కన్

వ్యాధిగ్రస్తులారా!! స్వస్థతకొరకు!!

మావద్ద అన్ని హోమియోపతి మరియుబయోకెమిక్ ఔషధములు అన్ని పొటెన్సీలలో ద్రావకములు గానూ మాత్రలుగానూ అమ్మకమునకు సిద్ధముగా యుండును.

మరియు

కుటుంబ ఔషధముల పెట్టెలు. చిన్నతోలుపెట్టెలు, జేబుపెట్టెలు, హోమియో మరియు బయోకెమిక్ పుస్తకములు తెలుగులో మావద్ద దొరకును.

Khan and Sons)

శ్రీరంగపట్నంలోని వంతెన

చారిత్రకముగా ప్రసిద్ధికెక్కిన ఈ వంతెన, కావేరీనిర్మలోదకములో గ్రుంకులిడి తమ హృదయము పావనమొందించుకొనుటకు కేతెంచు యాత్రికులకు నెలవు!

ప్రసిద్ధికెక్కిన "హమామ్" సబ్బుతో దేశమంతటా వేలకొలది ప్రజలు తమ దేహమును తోముచున్నారు.

HAMAM

A TATA PRODUCT

హమామ్ సబ్బుయొక్క మాతివాకారమును గమనించుడు

టామ్‌కో సేల్సు డిపార్టుమెంటు

౫౦ గన్ ఫౌండ్రీ; సికింద్రాబాదు

హమామ్

స్నానమునకు యోగ్యమైన గొప్ప సబ్బు

చందా వివరాలు
సంవత్సరము చందా 2 హాలీ రూపాయిలు
ఆరు నెలలకు ,, ౧-౧౦-౦ ,,
బ్రిటిషిండియాలో సం॥ చందా ౬ కల్దారు
విడిప్రతిక ౦-౧-౩
పాతప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only popular paper that reaches the masses in the Dominions
Best Medium For Advertisement

Volu 17 — No 71 | Published on every Monday and Thursday — Hyderabad Dn | 11—1—1943

చైనాలో ప్రత్యేకహక్కుల విసర్జన

అమెరికా, బ్రిటను, చైనాలకు ఒడంబడిక

లండను, జనవరి ౧౧

చైనాలో తమకున్న ప్రత్యేకపు హక్కులను వదలుకొనుచు బ్రిటను అమెరికా ప్రభుత్వములు చైనాప్రభుత్వముతో ఒడంబడికలు గావించు కొనిరి–

బ్రిటను, చైనాలో తనకుగల ప్రత్యేకపుహక్కులను వదలుకొనుచు చుంకింగులోని చైనా ప్రభుత్వముతో చేసికొన్న ఒడంబడికయందు ఈ క్రింది షరతులుగలవు:–

౧౯౦౧లో చేసికొన్న "పెంకింగు బాక్సరు ఒడంబడిక" ప్రకారం కొన్ని ప్రదేశములలో సేనలనుంచుటకు బ్రిటిషు గారి కధికారమున్నది– షెంఘైలో బ్రిటిషు అధికారస్థానము నుంచుటకు వీలున్నది–ఆహక్కులను బ్రిటను ఈ క్రొత్త ఒడంబడికమూలంగా వదలుకొనుచున్నది–

[illegible]

హాంకాంగు విషయము

హాంకాంగువిషయము ఒడంబడికలో లేదు.

చైనాలో బ్రిటిషువారవైనను అమెరికనులపైనను సర్వాధికారములు ఇక చైనాప్రభుత్వమునకుండును–బ్రిటను అమెరికా సంయుక్తరాజ్యము చైనాలో చైనాప్రభుత్వముయొక్క సంపూర్ణాధికారములను ఎల్లెడలను గుర్తించినట్లయినది–

అమెరికా బ్రిటనులకు

చియాంగుకేషేక్ గారి అసంతృప్తి

[illegible]

"చైనాలో కొన్ని ప్రాంతములమీద తమకు గలహక్కులను పూర్తిగా వదలుకొనుటకు అమెరికా బ్రిటనుదేశములు [illegible]"

[illegible]

[అసోసియేటెడ్ ప్రెస్]

బొంబాయి, జనవరి౧౫–

నేడు బొంబాయినగరములో కోల్బదేవిలోని పోస్టాఫీసులో ఒకబాంబు ప్రేలినది–ఆయిదుగురు పనివాండ్రకు కొద్దిగాయములు తగిలినవి–

సూరతు, జనవరి౧౫

సూరతులోని గొప్పవర్తకులలో ఒకరైన [illegible] ఇంటిపై డాబామీద నిన్న రాత్రి ౧౦౹౪ గంటలకు ఒకనాటుబాంబు ప్రేలినది. నష్టమేమియును కలుగలేదు. రోడ్డుమీద నుండి యెవరో ఈబాంబును డాబామీదికి విసరిరని తెలిసినది.

అహమదాబాదు, జనవరి౧౫

అహమదాబాదులో [illegible] పోలీసుశాఖవారిమీద యెవరో ఒకబాంబునువిసరిరి. అదివారికి కొద్దిదూరములో ప్రేలినది. వారిలో నెవరికిని గాయములు తగులలేదు–

అహమదాబాదులో ఒకమునిసిపలు బిల్డింగుకు [illegible] కొందరు వచ్చి అతనివద్దనున్న సొమ్మంతయు దీసుకొనిపోయిరి.

సారంగపూరు పోలీసుస్టేషనువద్ద ఒకబాంబు ప్రేలినది. యెవరికిని గాయములుతగులలేదు.

పెషావరు, జనవరి౧౫

నిన్న ఆయుధములు [illegible] పెషావరులో పెషన్నుకొట్టుచుండగా పోలీసువారు వారిని అరెస్టుచేసిరి.

ఢిల్లీ, జనవరి౧౫

ఢిల్లీలో తాళము వేయబడిన ఒక యింటిలో నేడు పోలీసువారు ప్రవేశించి సోదాచేసిరి, దానిలో ౧౨౦ బాంబులు ఉండినవి.

డిబ్రుగరు, జనవరి౧౫

[illegible]

గాంధిగారి ప్రాముఖ్యమునుగూర్చి ప్రొఫెసర్ వుడ్ అభిప్రాయము

లండనులోని "స్పెక్టేటరు" పత్రికకు ప్రొఫెసరు జీ–వుడ్ గారిట్లు వ్రాసినారు–

భారతదేశస్థితిగతులను ఒక్క పెట్టున మార్చి వేయగలవాడు ఒక్క గాంధిగారు మాత్రమే– గాంధిగారితో రాయబారములు జరుపవలసినదని వారిమిత్రులును అనుచరులును ఇండియా ప్రభుత్వమువారినికోరినప్పుడు [illegible] ప్రతిష్ఠను నిలువబెట్టుకొనుచున్నారేగాని నిజమైన ఆధ్యాత్మికోన్నతిని వారు గ్రహించుటలేదు– [illegible]

గాంధిగారి అసామాన్యాధ్యాత్మిక నైతిక మాహాత్మ్యము [illegible] భారతదేశములో విప్రుడేర్పడియున్న ప్రతిష్టంభమును అంతమొందించుచూ [illegible] భారతదేశమునందలి స్థితిగతులను ఒక్కసారిగా మార్చివేయగలవారు ఒక్క గాంధిగారు మాత్రమే–

ఛటోపాధ్యాయగారి విడుదల, అరెస్టు

బెంగుళూరు జనవరి ౧౫

శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయగారిని మైసూరుదొరతనమువారు విచారణలేకుండ బెంగుళూరుసెంట్రలుజెయిలులో డిటెన్యూగానుంచిరి– నేడువారు వారిని ఆమెను విడుదలచేసిరి– ఆమె అప్పుడే మైసూరు సంస్థానమునుండి వెళ్లిపోవలెనని అధికారులు వెంటనే ఆమెకొక నోటీసును అందజేసిరి–

మరికొంతసేపటికి మదరాసుప్రభుత్వమువారి అధికారులు ఆమెను మరల అరెస్టుచేసి వెల్లూరుజెయిలుకు తీసుకొనివెళ్లిరి–

[అ–ప్రె]

అమెరికాలో భారతీయప్రముఖుల ప్రచారము

లండను "మాంచెస్టరు గార్డియను" పత్రిక న్యూయార్కు విలేఖరి అక్కడినుండి ఈ క్రిందివిధముగా వ్రాసినాడు

[illegible] భారతీయులు [illegible] అమెరికాలో "పసిఫికు రిలేషన్సు" కాన్ఫరెన్సు జరిగినది– [illegible] భారతీయప్రముఖులు అమెరికాలో అనేక ఉపన్యాసములిచ్చుచున్నారు. [illegible]

ఈమధ్య సర్ రామస్వామి మొదలియారుగారు భారతదేశ ఆర్థికవ్యవస్థను గూర్చియు భారత నిర్మాణమును గూర్చియు సర్ జఫరుల్లాఖాను గారు [illegible] విషయములను గూర్చియు ఉపన్యసించిరి– వీరుగాక మేజర్ రాజకుమార్ రాజేంద్రసింహగారును టి–ఏ–రామన్ గారును ఉపన్యాసములిచ్చిరి–

అందరికంటెముందు రష్యాకు యుద్ధ సామగ్రి

యుద్ధసామగ్రినిపంపుటలో రష్యాకు అవసరమును ముందుగా అమెరికా సంయుక్త రాజ్యము గమనించునని అమెరికాప్రభుత్వము ఇంటేరియర్ శాఖామాత్యులగు ఇక్స్ గారు చెప్పిరి–వారికి [illegible] ఉత్తరువు చేసిరట–

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor: S. Prathap Reddy, B. A., B. L.